

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

అన్ని రకాల అధునాతన నమూనాలలో కొత్త స్టాకు వచ్చింది
పెళ్లిళ్లకు చీరలు
దర్శించండి:
తుంగ సత్తెయ్య
బట్టల వర్తకులు
సుల్తాన్ బజారు, కోఠి, న్యూ తాజ్‌మహల్ హోటల్ ఎదురుగా
హైదరాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 16 సంచిక 104 * హైదరాబాద్ 21-4-1963 ఆదివారము * 4 పేజీలు 7 నయాపైసలు

బొగ్గుఉత్పత్తికై 15 శాతం అదనపుఅభివృద్ధి రిబేటు

మూడేళ్ల పాటు వర్తించేట్లు శ్రీ మురార్జీ ప్రకటన

శివరాంపల్లి సరోజినీదేవి ఆశ్రమంలో డా॥ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షతన 17వ తేదీన జరిగిన సభలో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ ప్రకృతి వైద్యగోష్ఠికి ప్రారంభించినప్పటి చిత్రం.

బొగ్గు-ఫెర్టిలైజర్ పరిశ్రమల యంత్రాలపై దిగుమతి సుంకాల తగ్గింపుకూడా

ఫైనాన్స్ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిలు 20

ఉక్కు, తదితర పరిశ్రమల అవసరాలకు సరిపడగలంత బొగ్గును ఉత్పత్తిచేయడంలో ప్రోత్సాహం కల్పిస్తూ బొగ్గు పరిశ్రమ అభివృద్ధిరిబేటును 20 శాతంనుండి 35శాతానికి పెంచుతూ నేడు కేంద్రార్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి ప్రకటించారు. ఈ సౌకర్యం వర్తమానార్థిక సంవత్సరంనుండి మూడేళ్ళు అమల్లో ఉంటుంది. బొగ్గు, ఫెర్టిలైజర్ పరిశ్రమలకు అవసరమయ్యేయంత్రాలు, పఇతర రికరాలు కొన్నింటి పై దిగుమతి సుంకాలుకూడా తగ్గిస్తున్నట్లాయన వెల్లడించారు.

మురార్జీదేశాయి పన్నుల ప్రతిపాదనలలో తాను తెచ్చిన మార్పులను ప్రవేశపెట్టిన ఫైనాన్స్‌బిల్లుపైచర్చను ముగిస్తూ పైప్రకటన చేశారు. నేడు లోకసభలో ఫైనాన్స్ బిల్లు 89 ఓట్లు అనుకూలముగా 14 ఓట్లు ప్రతికూలముగావచ్చి ఆమోదింపబడింది. స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీఎన్.జి.రంగా ఓటింగును కోరారు. కమ్యూనిస్టు సభ్యులు తటస్థంగా ఉన్నారు. వారి నాయకుడు శ్రీ గోపాలన్ తమపార్టీ పన్నులకు ప్రతికూలము కాదుగానీ ఆదాయంకోసమై వేయబడుతున్న పన్నులతీరును వ్యతిరేకిస్తున్నరన్నారు.

నేడామోదింపబడిన ఫైనాన్స్‌బిల్లు ద్వారా ఒక సూపర్ లాభాల పన్ను మినహా అన్నిపన్నుల ప్రతిపాదనలకూ ఆమోదం లభించినట్లయింది. మొత్తం 239 కోట్లమేరకుగల సూపర్‌లాభాల పన్నుబిల్లు విడిగా చేపట్టబడింది.

బొగ్గు త్రవ్వకం అభివృద్ధి రిబేటు హెచ్చింపును గురించి త్వరలోనే బిల్లు తేబడుతుందని శ్రీ మురార్జీ తెలిపారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి పథకాలకు అదనముగా రు. 23 కోట్ల 91 లక్షలు మంజూరు

ధర్మల్ పథకానికై కొత్తగూడెం 7.14కోట్లు కేటాయిస్తూ మంత్రి మండలి నిర్ణయం

హైద్రాబాద్, ఏప్రిల్ 20

విద్యుచ్ఛక్తి పథకాలకు రాష్ట్ర ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము సవరించి ప్రస్తుత ప్రణాళికా కాలములోని వచ్చేమూడేళ్ళలో ఖర్చు చేయడానికిగాను అదనముగా 23 కోట్ల 91లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

రాష్ట్ర మంత్రివర్గము నేడిక్కడ సమావేశమైనది.

ఈ పథకాలకు ఈ వరకు ప్రణాళికలో 68 కోట్ల 64లక్షల రూపాయలు కేటాయించారు. ప్రస్తుతము యీ మొత్తాన్ని 92 కోట్ల 55 లక్షల రూపాయల మేరకు పెంచడం జరిగింది.

మంత్రివర్గ సమావేశము అనంతరం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేఖరులకు పై విషయము చెప్పారు.

అదనముగా కేటాయించిన యీ మొత్తాన్ని ఎక్కువగా వివిధ విద్యుచ్ఛక్తి పథకాలకు వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు.

కొత్తగూడెం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు 7 కోట్ల 14 లక్షల రూపాయలు, దిగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకానికి 2 కోట్ల 5 లక్షలు, ఎగువ సీలేరు పథకానికి రెండు కోట్లు ఖర్చు చేయడానికి సంకల్పించినట్టు ప్రభుత్వప్రతినిధి తెలిపారు.

మాచ్‌ఖండ్, తుంగభద్ర-నెల్లూరు పథకాలకుకూడా డబ్బు కేటాంచారు.

అదనముగా కేటాయించిన యీ మొత్తాన్ని ఇతర పథకాలు కేటాయించిన నిధులనుండి స్వల్పముగా పునఃపంపిణీ చేయడముద్వారా ఇంకా విద్యుచ్ఛక్తి బోర్డుల ఋణాలనుండి సైకొననున్నట్లు ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

దిగుమతి విధాన ప్రకటన వాయిదా

సోమవారంనాడు లోకసభలోనే ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

నేటి సాయంత్రం ప్రకటింపబడవలసి ఉన్న వర్తమానార్థిక సంవత్సరపు దిగుమతి విధానం వాయిదా వేయబడింది. బహుశా యీ దిగుమతి విధానం సోమవారంనాడు ప్రకటింపబడగలదని తెలుస్తున్నది.

ప్రభుత్వం కామించే ఏ విధాన ప్రకటనగానీ లోకసభలోనే జరగాలిగాని వెలుపల జరుగరాదని స్పీకర్ మునుపు రూలింగ్ యిచ్చిఉన్న అంశాన్ని నేడు శ్రీ హెచ్. వి. కామత్ జ్ఞప్తికితెచ్చి దిగుమతి విధానాన్ని సభ వెలుపల ప్రకటించడాన్ని ఆక్షేపించారు. సాధారణంగా దిగుమతి విధానాన్ని సభ వెలుపలనే వాణిజ్యశాఖ అధికారులు వెల్లడించేవారు. సభలోనే దిగుమతి విధానం ప్రకటింపబడాలని ఆక్షేపణ రావడం ఇదే ప్రథమం.

ఈ దిగుమతి విధాన ప్రకటన కొరకయి వందమందికిపైగా పత్రికా విలేఖరులు హాజరయ్యారు. వాయిదా వార్తను వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రంగనాథన్ తెలియజేశారు.

7 గురు కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 20

భారతరక్షణ నిబంధనలక్రింద నిర్బంధాలలోఉంచబడిన రాష్ట్రకమ్యూనిస్టు ప్రముఖులు శ్రీ బద్దల ఎల్లారెడ్డి, శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్, శ్రీ జి. ఎల్లమందారెడ్డి మరి నలుగురు నేడు ప్రభుత్వం విడుదల చేసింది.

నేడు విడుదలైన మరి నలుగురూ వీరు: శ్రీయుతులు బాలాజీదాస్, సదాశివన్, నాగేశ్వరరావు, ఉద్ధరాజు రామం.

అరబ్ సమాఖ్య అవతరణకు చిహ్నంగా త్వరలో ఉపగ్రహం ప్రయోగం

కైరో, ఏప్రిలు 20

అరబ్ దేశాలయిన ఈజిప్టు, సిరియా, నరాఖ్, రాజ్యాలు మూడూ సమాఖ్యగా రూపొందిన సందర్భాన్ని పురస్కరించుకుని అందుకు చిహ్నముగా ఐక్యఅరబ్ రిపబ్లికు త్వరలో ఒక కృత్రిమ ఉపగ్రహం ప్రయోగించనున్నట్టు లెబనాన్ వారాపత్రికపేర్కొన్నది.

సెనెగల్ ఫిర్యాదుపై పరిశీలక బృందం

పోర్చుగల్ అంగీకారం

న్యూయార్క్, ఏప్రిల్ 20

సెనెగల్ సరిహద్దు గ్రామంపై పోర్చుగల్ విమానం బాంబులు వేసిందన్న సెనెగల్ ఆరోపణను గురించి నిజానిజాలు పరిశీలించేందుకు ఒక పరిశీలక బృందాన్ని పంపించాల్సిందిగా పోర్చుగీసు ప్రతినిధి భద్రతా సంఘ సమావేశంలోసూచించాడు. సెనెగల్ ఆరోపణనాతడు నిరాకరించాడు.

అసలు పరిశీలక బృందం ప్రతిపాదన ఘనా సూచించి ఉంది.

స్వర్ణకారుల పోషణకు విరాళాలకై విజ్ఞప్తి

నగర స్వర్ణకార్మిక సంఘ అధ్యక్షునికి

హైదరాబాదు, ఏప్రిల్ 20

నగర స్వర్ణకార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ యం. గోపాలాచారి నేడు చేసిన ఒక ప్రకటనలో ఉపాధికోల్పోయిన స్వర్ణకారుల కుటుంబపోషణ నిమిత్తము ధన, వస్తురూపములలో విరివిగా విరాళాలిచ్చి యీ విపత్సమయంలో తోడ్పడవలసిందని జంటనగరాలలోని వాణిజ్యపరులకు, ఉదారులకు విజ్ఞప్తిచేశారు. దాతలు యిచ్చే ధన వస్తు విరాళాలు పేరిందుటకయి ఒక ఉపసంఘం యేర్పాటుచేయబడుతుందని విరాళాలసేకరణ కార్యక్రమాన్ని యీ సంఘమే రూపొందిస్తుందని ఆయన తెలియచేశారు.

ట్రూప్ బజారులో హోమియో వైద్యశాల యేర్పాటు

హైదరాబాదు, ఏప్రిలు 20

రాష్ట్ర హోమియోపతి వైద్యుల సంఘ ఆధ్వర్యాన హైదరాబాదులోని ట్రూప్ బజారులో యేర్పాటు చేయబడిన హోమియోవైద్యశాల రోజూ ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకుసాయంత్రం 4 గంటలనుండి 6 గంటలవరకు తెరవబడుతుంది. ఆస్పత్రి ఇన్‌చార్జి ఫిజీషియన్ అసిస్టెంటు ఫిజీషియన్‌లుగా డా॥ జయలాల్, డా॥ మదన్ పరిశ్రమలు వ్యవహరిస్తారు.

ఇకనైనా ఒక కొలికికిరావాలి

కాశ్మీర్ చర్చలకై కరాచీకిపోతూ భూటో ప్రకటన

రావల్పిండి, ఏప్రిల్ 20

నాల్గుమాసాలుగా సాగుతున్న కాశ్మీర్ చర్చలు ఈసారైనా ఒక కొలికికి రావాల్సి ఉందని పాక్ విదేశాంగమంత్రి జుల్ఫికరలీభూటో నేడు విలేఖరులతో అన్నాడు.

ఐదవసారి కాశ్మీర్‌చర్చల నిమిత్తం భూటో నేడు కరాచీకి వెళుదేరాడు. ఇప్పటివరకూ కాశ్మీర్ చర్చలు తుణ్ణంగా జరిగాయనీ యీ పర్యాయమైనా శిఖరాగ్ర సమావేశానికి పిలుచిక్కితే అది ఆహ్వానింపదగిన పరిణామమేననీ భూటో అన్నాడు. ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఈ చర్చలుకొంత ప్రగతిని సాధిస్తే త్రైహూ-అయూబ్ సమావేశం ఒక స్థలంలో సాధ్యపడవచ్చునని భూటో ఊహాగానం చేశాడు.

ఆరోసారి చర్చలు సాగుతాయా అన్న ప్రశ్నకాతడేమీ వ్యాఖ్యానించలేదు. మరో ప్రశ్నకు జవాబిస్తూ కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై పాశ్చాత్య రాజ్యాలేమీ పాకిస్తాన్ పై ఒత్తిడి తేవడంలేదని భూటో చెప్పాడు.

విజ్ఞానదాయక చిత్రాల నిర్మాణం

ఫిలిం నిర్మాతలు ప్రత్యేకశ్రద్ధ వహించాలని డాక్టర్॥గోపాల్ రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఈవేళ విజ్ఞాన భవనంలో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1962లో ఉత్తమ చలనచిత్రాలకు ప్రభుత్వ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, సమాచార ప్రసారశాఖల మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి ఫిల్ముసరిత్రమల యజమానులు విద్యా సంస్థలలో ఉపయోగకరమయిన బోధనా సాధనాలు గానూ సాంఘిక విద్యా బోధనా సాధనాలుగా నూఉపయుక్తంకాగల ఉత్తమ చలన చిత్రాలునిర్మించడానికి ప్రత్యేకశ్రద్ధ వహించ వలసిందని కోరారు.

ఆయన తన ప్రసంగంలో ఫిల్ములు ఎన్నికచేసే విధానంలో మార్పులు తీసుకొని రావడానికి కేంద్ర ఎన్నిక సంఘం చేసిన సిఫార్సులలోకొన్నింటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు. చలన చిత్రాలనిర్మాణము ద్వారాసుస్థిరం ఇంకా ఎక్కువఉత్తమంగా సేవచేయడానికి ఫిల్ము పరిశ్రమల యజమానులు కృషిచెయ్యగలరని తాము ఆశిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

గత పదిసంవత్సరాలలో కథాత్మక చిత్రాలలో ఆరు బెంగాలీ చిత్రాలకు, మూడు హిందీ చిత్రాలకు, ఒకమరాఠీ చిత్రానికిస్వర్ణపతకాలు, కథాత్మకచిత్రాలలో 5 బెంగాలీ చిత్రాలకు, 8హిందీ చిత్రాలకు, రెండు మరాఠీ చిత్రాలకూ, రెండు తమిళచిత్రాలకూ, ఒక మళయాళచిత్రానికీ, ఒకతెనుగుచిత్రానికీ ఒక కన్నడ చిత్రానికీ, ద్వితీయ, తృతీయ అఖిలభారత బహుమతులు లభించాయి.

ప్రజాబాహుళ్యానికి నాటకాలు మొదలయిన హాటికంటే తక్కువ ఖర్చుతో తేలికగా వినోదం లభించే మార్గం ఒక్క సినిమాయేననీ, కాగా కథాత్మక చిత్రాల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చిందనీ, ఈ విషయం భారతదేశం అయిదవ స్థానం సంపాదించిందనీ డా॥ గోపాలరెడ్డి అన్నారు.

ఈ చలన చిత్రాల ప్రధాన ఆదర్శం వినోద కల్పనే అయినప్పటికీ సాంఘిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, విద్యా విషయాలపై గూడా వీటి ప్రభావం వుంటుంది. ఇందువల్లనే ఈ చిత్రాలకు బహుమతులను యివ్వటానికి ఎన్నిక చేసేటప్పుడు వీటి సాంకేతిక లక్షణాలు మొదలయినవాటితో సహా వీటి కథావస్తువును గూడా పరిశీలించటం జరుగుతుందన్నారు.

విజ్ఞానదాయక మయిన వినోదాన్ని సమకూర్చటంలో బెంగాలీ ఫిల్ము పరిశ్రమ తన ఆధిక్యతను నిలబెట్టుకుంది. రాష్ట్రపతి సువర్ణ పతకం వరుసగా ఆరు సంవత్సరం కూడా బెంగాలీ చిత్రానికి ("దాదా ఠాకూర్" అన్న చిత్రానికి) దక్కింది. రెండవ బహుమతి గూడా బెంగాలీ చిత్రానికే లభించింది. తృతీయ బహుమతిని హిందీ చిత్రం పొందింది. రాష్ట్రపతి రజతపతకాలు, మెరిట్ సర్టిఫికెట్లుహిందీ,మరాఠీ, బెంగాలీ, తమిళం, తెలుగుచిత్రాలకు లభించాయి. పంజాబీ, కన్నడం, ఒరియా,అస్సామీ చిత్రాలు గూడా మెరిట్ సర్టిఫికెట్లను పొందాయి. పంజాబీ చిత్రం తొలిసారిగా ఈ సంవత్సరం బహుమతిని పొందింది.

ప్రధాన మంత్రి సువర్ణ పతకం ఈ సంవత్సరం బాలలచిత్రం దేనికీ లభించలేదు. బాలల ఫిల్ము సంఘం తయారు చేసిన ఒక చిత్రానికి మెరిట్ సర్టిఫికెట్ బహూకరించారు. బాలలకుగానుముంచి చిత్రాలను తయారు చేయవలసిన ఆవశ్యకత పుందని వేరే చెప్పనవసరంలేదని డా॥ గోపాలరెడ్డి పేర్కొన్నారు.

ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రానికి యివ్వబడే రాష్ట్రపతి సువర్ణ పతకం ఈసంవత్సరం "ఫోర్ సెంచరీస్ ఎగో" అన్న డాక్యుమెంటరీ చిత్రానికి లభించింది. ఫిల్ము విభాగం వారు తయారు చేసిన "హిమాలయన్ హెరిటేజ్" అన్నడాక్యుమెంటరీ చిత్రానికి ఉత్తమ చిత్రాలలో రెండవ దానికి బహూకరించబడే అఖిల భారత మెరిట్ సర్టిఫికెట్ లభించింది. ఫిల్ము విభాగానికి గాను ప్రైవేటు నిర్మాత తయారు చేసిన "టిల్కా స్టోరీ" అన్న చిత్రానికి మూడవ బహుమతి లభించింది.

ఈ సంవత్సరం కూడా చిన్నఫిల్ములకు బహుమతి రానందుకు తమ విచారం తెలుపుతూ శ్రీ గోపాలరెడ్డి విద్యా ప్రయోజనాల నిమిత్తం చిన్న ఫిల్ముల నిర్మాణం, వినియోగంలో కలుగుతున్న ఆటంకాలను గురించి పరిశీలించవలసి ఉన్నదనీ అన్నారు.

కాంగ్రెసుపట్ల ప్రజల అసమాన అభిమానం

రాష్ట్ర పర్యటనలో వెల్లడైనదని కాంగ్రెసు అధ్యక్షుని కృతజ్ఞతా ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 20

రేపు ఉపఎన్నికలు జరుగనున్న జగిత్యాల, బద్వేలు నియోజకవర్గాలు రెండింటా కాంగ్రెసు అభ్యర్థులు గెలువగలరన్న ఆశాభావాన్ని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య వెల్లడించారు. రాష్ట్రంలో తన పదిరోజుల పర్యటనలో ఎల్లెడలా కాంగ్రెసు సంస్థపట్ల, తనపట్ల ప్రజలుచూపిన శ్రద్ధాసక్తుల కాయన కృతజ్ఞతలు తెలిపారు.

పదిరోజుల ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకొని యీ రాత్రి విమానంలో శ్రీసంజీవయ్య ఢిల్లీ వెళ్లారు-రేపాయన ఢిల్లీనుండి రోహతకు వెళ్తారు.ఎల్లుండినుండి ఆయా రాష్ట్రాల ఎం. డి లను కలిసి సంప్రదింపులు కామించడము ప్రారంభిస్తారు.

సమావేశాల్లో తాను చైనా ఉపద్రవాన్ని గురించి ప్రస్తావించినప్పుడెల్ల ప్రజలు తమ దృఢనిర్ణయాన్ని తమముఖ కవళికల ద్వారానే వ్యక్తంచేసి అసమానమైన ప్రేమాభిమానాలు కాంగ్రెసుపట్ల, తనపట్ల చూపినట్లు శ్రీ సంజీవయ్య పేర్కొని దేశంకోసము తన జీవితాన్ని అంకితంచేయడంతప్ప వారికి ఎలాకృతజ్ఞత తెలుపుకోగలుగుతాను అన్నారు.

భారతజాతి జీవిత స్వరూపాన్ని మార్చడంలో 78 సంవత్సరాల చరిత్రగల కాంగ్రెసుపార్టీ మహత్తరపాత్ర నిర్వహిస్తున్నదనీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడున రంగల్లులో అభిభాషించారు.

ఎన్నికల కొట్లాట

జగిత్యాలకు 12 మైళ్లదూరానగల తక్కెళ్లపల్లి గ్రామంలో నిన్నసాయంత్రము ఎన్నికల కొట్లాట జరిగినట్లు వార్తలు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి శ్రీ సాయిరెడ్డి రెండవ పర్గంవారు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ లక్ష్మీనరసింహారావును రెండిన వర్గంవారు కలహించారు. ఒక కారు ధ్వంసం చేయబడిందట. పోలీసులువెళ్ళి పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

ఇండియాకు పాకిస్తాన్ ఆక్షేపణ

కరాచీ, ఏప్రిలు 20

నాగా తిరుగుబాటు దారులకు పాకిస్తాన్ ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లు భారతదేశములోని వార్తా పత్రికలు ప్రచురించినందుకు పాకిస్తాన్ ప్రభుత్వం ఇండియాకు ఆక్షేపణ తెలియజేసిందని విదేశాంగ వ్యవహారాలయపు ప్రతినిధి నిన్న ఇక్కడ అన్నారు.

అట్టి ఆరోపణలు పూర్తిగా అబద్ధమనీ,నిరాధారమనీ ఆయన అన్నారు.

పెద్దహోతిగ్రామంలో అగ్ని ప్రమాదం

జహీరాబాద్, ఏప్రిల్ 20

పెద్దహోతి గ్రామంలో యీ నెల 16 వ తేదీ సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో 3 పూరిండ్లు దగ్ధమయ్యాయి. వీధిలోని కిరసనాయిలు దీపంనుండి నూనెలు బయల్దేరుటవల్ల యీ ప్రమాదమేర్పడ్డట్లు భావించబడుతున్నది.

స్పెయిన్ కమ్యూనిస్టు నాయకుని కాల్చివేత

అంతర్యుద్ధకాలంలో జరిపిన అకృత్యాలకై మరణశిక్షఅ[illegible]

మాడ్రిడ్, ఏప్రిల్ 2[illegible]

స్పెయిన్ కమ్యూనిస్టు నాయకుడు జూలియన్ గ్రిమావ్ (52) నేడు మాడ్రిడ్ జైలులో కాల్చి చంపివేయబడ్డాడు. 25 సంవత్సరాలక్రితం జరిగిన అంతర్యుద్ధంలో మాజీబార్సెలోనా సి. ఐ. డి. అధిపతిగా ఆతడుకావించిన అకృత్యాలకై గురువారంనాడాతనికి మరణశిక్ష విధించబడింది.

ఆఖరుక్షణంవరకూ ఆతడు నేరాలను ఒప్పుకుంటే శిక్ష తగ్గించడానికి ఏర్పాట్లన్నీ సాగాయి. కాని ఆతడు సమ్మతించ తొణకలేదు.

జూలియన్ గ్రిమావ్‌ను విడుదల చేయాల్సిందిగా రష్యా ప్రధాని కృశ్చేవ్ మున్నగు కమ్యూనిస్టు ప్రముఖులు స్పెయిన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిఉన్నారుకూడా.

భారత సాహితీ సంస్కృతులు

రష్యన్‌ల అభిమానాన్ని చూరగొన్నాయని కొచెటోవ్ వెల్లడి

అల్మాబాదు, ఏప్రిల్ 20

రష్యన్ రచయితలబృందం నాయకుడు శ్రీ కొచెటోవ్ నిన్న యిక్కడ జరిగిన ఒకసత్కారసభలో ప్రసంగిస్తూ రష్యాలోని రచయితలు కవులు, భారతీయ సాహితీసంస్కృతులపట్ల అత్యంత ఆసక్తిని కలిగి వున్నారని ఉభయదేశాలకు చెందిన రచయితలు కవుల మధ్య సన్నిహిత మైత్రీ సంబంధాలు పెంపొందాలని వారు కాంక్షిస్తున్నారన్నారు. అల్మాబాదు ప్రెస్ క్లబ్ సభ్యులు రష్యన్ రచయితల బృందానికి నిన్న సత్కారం చేశారు.

మోమిన్‌పేట సమితి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 20

మోమిన్‌పేట బ్లాక్ సమితి కాంగ్రెసు కార్యవర్గ సమావేశము గత ఆదివారమునాడు శ్రీ రవీంద్రరెడ్డి అధ్యక్షతన మోమిన్‌పేటలో జరిగింది. స్థానిక సమితి అధ్యక్షులు శ్రీ లాల్ రెడ్డి సమావేశానికి హాజరైనారు. కాంగ్రెసు సంస్థకు జరుగనున్న ఎన్నికలకు సంబంధించిన విషయాలపై సమావేశ సభ్యులు చర్చలు జరిపారు.

కోరం నిబంధనకు సవరింపు

17వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రతిపాదనకు ఉద్దేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

పార్లమెంటరీ కార్యక్రమ నిర్వహణకుగాను లోకసభ, రాజ్యసభలలో మొత్తం సభ్యులలో పదోవంతు మంది హాజరై ఉండాలన్న కోరం నిబంధనను సవరించేందుకు 17వ రాజ్యాంగసవరణ బిల్లు యీసారి పార్లమెంటు సమావేశములో ప్రవేశపెట్టబడుతుంది.

శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు జవాబిస్తూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడీ అంశాన్ని లోకసభలో వెల్లడించారు.

నూనె సహజవాయువు కమీషన్ సమావేశం

డెహ్రాడూన్, ఏప్రిలు 20

దేశములోని వివిధ ప్రాంతాలలో నూనె అన్వేషణ అభివృద్ధి కార్యక్రమాలలో సాధించిన ప్రగతిని సహజవాయువు, నూనె కమీషన్ నిన్న ఇక్కడ సమావేశమై సమీక్షించింది.

డ్రిల్లింగుకొనసాగుతున్న ప్రాంతాలలో చురుకుగా ఉత్పత్తిగా పని జరగడానికి చర్యలు గైకొనేందుకు కమీషన్ నిర్ణయించింది. కావేరి బేసిన్ లోతుగా త్రవ్వకం పనిని నెలరోజులలో ప్రారంభించనున్నారు.

అంకలేశ్వర్ నూనె రంగాలలో సాధించిన అభివృద్ధిని కూడా కమీషన్ సమీక్షించింది. రోజూ రెండు వేల టన్నుల నూనెనునెలరోజులలోఇక్కడ ఉత్పత్తి చేయనున్నట్లు భావిస్తున్నారు. అప్పుడు నాలుగుకోట్ల రూపాయలకు పైగా విలువచేసే నూనెను యిక్కడినుండివిక్రయించవచ్చని ఆశిస్తున్నారు.

భారత రక్షణ నిధికి బ్రిటన్‌లో రూ 2,30,000

బ్రిటన్, ఏప్రిల్ 20

భారతదేశ రక్షణనిధికి బ్రిటన్‌లో ఇప్పటివరకూ రూ2,30,000 వసూలు చేశారు. చేరమంటూ పత్యేక కార్యక్రమాల ద్వారానే యీ మొత్తంలో ఎక్కువభాగం వసూలయినది. భారత రక్షణనిధికి విరాళాలు సేకరించే కార్యక్రమం వల్ల బ్రిటన్‌లోని భారతీయుల దరూ సన్నిహితులు కావడం జరిగిందని నిధిసేకరణ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కామిలా రాబ్జీ తెల్పారు. మే, జూన్‌లలో కూడా యీ సంఘం కార్యక్రమాలను ఏర్పాటు చేసినది.

లండన్‌లో ఇటీవల జరిగిన శ్రీమతి సీపాచౌధురి చిత్రాల ప్రదర్శన పారంభమైన తరువాత కొందరు సేవకులే అయిదుబొమ్మలను ప్రముఖ విమర్శకులు, చరిత్రకారుడు శ్రీ మ్యాటన్ కొన్నారు. శ్రీమతి చౌధురి చిత్రములను ఇండియా, ఆస్ట్రేలియా, అమెరికాలలో ప్రదర్శించినప్పుడు భారత రక్షణనిధికి విరాళంగా ఇచ్చారు.

లండన్‌లోని ఇండియా హౌస్‌లో జరిగిన ఈప్రదర్శనకు శ్రీ మ్యాటన్ ప్రారంభోత్సవం చేసి "ప్రదర్శనలోని 36 బొమ్మలను కొనడం ద్వారా మన చిహ్నిక సహాయపడుతుంది" అని విజ్ఞప్తి చేశారు.

గాలిలో నడిచే రైలు పెట్టెలు

బ్రిటన్, ఏప్రిల్ 20

పట్టాలమీద కాక గాలిపొర పైనడిచే రైలుపెట్టెలను బ్రిటన్ ఇంజనీర్లు తయారు చేస్తున్నారు. రైలు పెట్టెల క్రిందిభాగాన హూమూలుగా ఉండే చక్కు స్ప్రింగులకు బదులు గాలి నింపిన ఆరు సంచులను అమర్చుతారు. పెట్టెబరువు ఎక్కువ తక్కువలను బట్టి గాలిసంచులు ముడుచుకొనడం లేదా ఉబ్బరించడం జరుగుతుంది. దక్షిణ మండలంలో ఇట్టి రైలుపెట్టెలు రెండు వాడుకలో ఉన్నవి. ఇంకా ఎనిమిది పెట్టెల నిర్మాణం జరుగుతున్నది. ఈ ప్రయోగం ప్రయోజనకరమైన యితే రైలుమార్గాలలోనూ, సరుకు రవాణా రైలుమార్గాలలోనూ ఇట్టి రైలుపెట్టెలను వాడుకలోకి తీసుకువస్తారు.

నిలుకడలేని మనస్సు

వెరితనము

- దుస్తులలోను, అభ్యాసములలోను విపరీతత్వము.
- శూన్యవీక్షణములు.
- విచారము & మనోవ్యాకులత.
- మతి మరుపు.
- అస్పష్టమైన వివేకము,
- భ్రాంతి, మతిమరుపులు,

వెరితనము యొక్క లక్షణములు, వీటి నన్నిటిని అదుపులోపల నే అణచవచ్చు.

ప్రదాత డి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA Pharmacy: Jullundur City (India)

ఆయుర్వేద ఇంజక్షన్లు

ఆధునిక పరికరములతో శాస్త్రీయముగా మాత్రలు లేటరీలలో తయారైన ఆయుర్వేద ఇంజక్షన్లు క్యాటలాగు వైద్యులకు ఉచితం.

ఇండియన్ మెడిషన్ హౌస్,

విజయవాడ- 2.



శోభకృత్ సం॥ చైత్రబ॥ ద్వాదశి
ప 1-6 పూర్వా సా 4-28
రా ప 1-9 మొ: 2-34 వరకు
(శాలివాహన శకము: 1-2-1885)
21-4-63 ఆదివారము

శోభకృత్ సం॥ చైత్ర బ॥ త్రయోదశి
ఉ 9-41 చతు 6-55 ఉపా 1-56
రా ప 12-26 మొ: 1-50 వరకు
(శాలివాహన శకము: 2-2-1885)
22-4-63 సోమవారము

"జనపద శుల్కము లోహితము గృహ్యము నైన వర్షముల నడుమ మొదుసు సత్త్వ రజస్తమములు, యనుసారంబున నవస్థమయ్యు వికృతమై."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

21 ఏప్రిల్ 1963
ఆదివారము

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ ఉత్పత్తి

—(౦)—

ప్రణాళికా సంఘ సభ్యులు

శ్రీమన్నారాయణ గారు

హైదరాబాదునగరంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు తెలిపిన కొన్ని విషయాల వలన మన రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి గట్టి ప్రయత్నాలు జరుగుచున్నవని తెలియుచున్నది. వ్యవసాయక పథకాల అమలునందు యెదురయ్యే అడ్డంకులను తొలగించడానికి మరియు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సాధించుటకొరకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేకముగ మంత్రివర్గ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తి సంఘాన్ని స్థాపించినదని శ్రీమన్నారాయణగారు పత్రికా ప్రతినిధులతో చెప్పినారు. వ్యవసాయ ఉత్పత్తిని పెంచుటకు యేర్పరచిన యీసంఘమునందు ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ, ఆర్థిక, రెవిన్యూ, ఇరిగేషన్, ప్రణాళికా శాఖల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. వ్యావసాయిక పథకాలను అమలు చేయుటలో యెదురయ్యే అడ్డంకులను కొలగించడానికి యీ సంఘము రెండు నెలల కొకసారి సమావేశము కాగలదు. మన రాష్ట్రము ప్రధానముగ వ్యావసాయిక ప్రాంతము; అందుచేత వ్యవసాయ అభివృద్ధికొరకు ప్రత్యేకమైన శ్రద్ధను కనబరచుట ప్రశంసించదగిన విషయము.

ఇటీవల అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశము సందు కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక శాఖ మంత్రి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయము కొరకు కేటాయించిన ధనాన్ని వేరే పనుల కొరకు ఖర్చుచేయుచున్నవని, యిందువలన వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతినుచున్నదని విమర్శించినారు. ఇది మిక్కిలి సమంజసమైన విమర్శ; మన రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ పథకాల కొరకు వినియోగించవలసిన డబ్బును యితర పథకాల కొరకు ఉపయోగించకుండా ఉండుటకు అంగీకరించినదనియు, ఒకవేళ యితర పథకాల కొరకు కేటాయించిన డబ్బు యేమైనా మిగిలిఉన్నచో దానిని వ్యవసాయ పథకాల కొరకు వినియోగించుటలో ప్రణాళిక సంఘమునకు అభ్యంతరము ఉండదనియు శ్రీమన్నారాయణగారు స్పష్టపరచినారు ప్రణాళికసంఘ సభ్యులు శ్రీమన్నారాయణగారు రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, అధికారులతో చర్చలు జరిపిన పిమ్మట పత్రికా ప్రతినిధుల సమావేశమునందు దెల్లడించిన విషయాలలో సాంద్రవ్యవసాయ పథకాలకు సంబంధించిన సమాచారము చాల ముఖ్యమైనది. ఆంధ్ర ప్రాంతంలోని ఆరుజిల్లాలయందు, తెలంగాణ ప్రాంతములోని నాలుగు జిల్లాలయందు సాంద్ర వ్యవసాయ అభివృద్ధిపథకాలను ప్రవేశపెట్టుటకు తుది నిర్ణయము తీసుకొనబడినదని శ్రీమన్నారాయణగారు తెలిపినారు. ఇవి ప్రత్యేకముగ వడ్లు, జొన్నలు, పత్తి, వేరుశనగ పంటల హెచ్చించుటకు ఉద్దేశించిన పథకాలు. 1963-64 వ సంవత్సరమునందు యీపథకాల కొరకు వినియోగించుటకు అవసరముగా నలభై లక్షల రూపాయలు కేటాయించబడినవి.

మన రాష్ట్రంలో ప్రస్తుతం యెరువుల సప్లయి పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని శ్రీమన్నారాయణ గారి అభిప్రాయం; యిప్పుడు రాష్ట్ర ప్రభుత్వ గోదాములలో రెండున్నర లక్షల టన్నుల యెరువులు నిలువ ఉన్నవని ఆయన అన్నారు. కాని మన పల్లె ప్రాంతాలయందుమాత్రము తగినన్ని యెరువులు లభించడము లేదు. మిల్లర్లవంటి మధ్య దళారులద్వారా రైతుల నుండి భాన్యాన్ని సేకరించడానికి బదులు ప్రభుత్వమే నేరుగా రైతులనుండి వారికి గిట్టుబాటు అయిన ధరలకు ధాన్యాన్ని కొనవలెనని శ్రీమన్నారాయణ గారు చేసిన సూచన చాల బాగున్నది. ఇందువలన రైతులకు ధరల గిట్టుబాటు జరుగగలదు; మధ్యదళారుల దోపిడి తగ్గిపోగలదు; పట్టణాలలోని సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు ఆహార ధాన్యాలు లభించగలవు. రాష్ట్ర ప్రభుత్వం యీ సూచనను అంగీకరించి అమలు జరుపగలదని మేము విశ్వసించుచున్నాము. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయ విశ్వ విద్యాలయం విషయంలో కమ్ముకొన్న అనుమానాలను శ్రీమన్నారాయణ గారు కొంతవరకు తొలగించినారు; కేంద్ర ప్రభుత్వం యివ్వవలసిన సహాయానికి ప్రణాళిక సంఘం సమ్మతిని తెలిపినదని వీరు వెల్లడించినారు. ప్రణాళిక సంఘం సమ్మతించినది గనుక రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కేంద్ర ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం నిరాటంకముగ దొరుకగలదని ఆశించవచ్చును.

రాష్ట్రంలో మున్సిపల్ యెన్నికలు

వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో జరిగే సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 20

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మున్సిపల్ యెన్నికలు తొలగక నిర్వహించిన ప్రకారం జరుపుటకు రాష్ట్ర మంత్రివర్గం నిశ్చయించింది. [దేశములో యేర్పడ్డ అవాంతర పరిస్థితుల దృష్ట్యా యీ యెన్నికలు వాయిదా పడ్డ విషయము సర్వులకు విదితమే.] వచ్చే ఆగస్టులోను ఆ తర్వాతి నెలలలోను మున్సిపాలిటీలకు యెన్నికలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు విలేఖరులకు తెలిపారు. తుని, రామచంద్రపురం, పత్తనపల్లి మున్సిపాలిటీలకు వచ్చే ఆగస్టులోను- విశాఖపట్నం, భీమవరం, గుంటూరు, మున్సిపాలిటీలకు సెప్టెంబరులోను యెన్నికలు జరుగుతాయని ఆయన తెప్పారు.

సర్వరంగాలలో సమాయత్తమవుతున్న నేటి నేపాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

చైనా దురాక్రమణమూలముగా అస్తవ్యస్తమైన నేపాల్ అతిథిగా ఆ పరిస్థితిని చేరుకొన్నది. ఆ విషయాలన్ని ఇప్పుడు గడచిపోయిన పాత విషయాలుగా కన్పిస్తున్నాయి. అక్కడ తిరిగి సాధారణ పరిస్థితి ఏర్పడింది. ఆదివాసి ప్రజలలో చాలమంది సైన్యములో చేరడానికి ఉత్సాహపడుతున్నారు.

మన మాతృదేశ రక్షణ కృషిలో పాల్గొనడానికి, భారతీయ సైన్యంతో సహకరించడానికి ప్రజలకు పిలుపునిచ్చేందుకు అనేక పథకాలు రూపొందించబడినాయి.

నేపాల్‌లో పనిచేస్తున్న ఆఫీసర్లు ఆయా ప్రాంతాల ప్రజల విశ్వాసం, అభిమానం సంపాదించారు. ఈ ఆఫీసర్లలో బహుకొద్ది మంది మాత్రమే ఇక్కడ కుటుంబాలతో ఉంటున్నారు. ఈ విషయం కూడా ఆదివాసి ప్రజలకు సంతోషకారణమైంది.

నేపాల్‌లో ఆదివాసుల సమాజం స్తబ్దంగా లేదు. వీరిలో చైతన్యం కన్పిస్తున్నది. విలగతా భారతదేశంతో పూర్తిగా సమైక్యం అయ్యే సూచనలు అనేకంగా కన్పిస్తున్నాయి. ఆదివాసి జీవన వ్యవస్థలో కన్పించే స్వయంశక్తిపై ఆధారపడడం, ధైర్యం, సహనం, నిజాయతీ, సహకారభావం, అతిథి మర్యాదలు, విశాల హృదయం వంటి స్వభావసిద్ధమైన లక్షణాలకు ఎటువంటి భంగం కలుగకుండా నేపాల్ ప్రజలందరికీ ఆధునిక వైద్య, వ్యవసాయ, విద్యా, వైజ్ఞానిక, సాంకేతిక ప్రయోజనాలు, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ సంకల్పం.

నేపాల్‌లోని ప్రతి విభాగంలోనూ డివిజనల్, సబ్‌డివిజనల్ ప్రధానకార్యస్థలాలలో ఆసుపత్రులు, పాఠశాలలు, వృత్తి శిక్షణ కేంద్రాలు, వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాల సంఖ్య శీఘ్రంగా పెరుగుతోంది. స్థానిక ప్రజల పూర్వాచార పద్ధతిపైన రూపొందిన వాస్తుశాస్త్రానుసారంగా ఇక్కడ నిర్మించిన భవనాలు కనులపండువగా ఆకర్షణీయంగా ఉంటాయి. వీటికి స్థానికంగా లభించే నిర్మాణ సామగ్రులనే ఉపయోగించడం జరిగింది. నేపాల్‌లో ప్రస్తుతం 90 సంచార ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయి. మశూచి నివారణ కార్యక్రమం నిర్వహించే పది ఉద్యోగుల బృందాలు ఇక్కడ పని చేస్తున్నాయి. ప్రజలకు మలేరియా బాధ చాలవరకు తగ్గిపోయింది.

వృత్తి శిక్షణ కేంద్రాలు

సౌందర్యాభిమానం, సౌందర్యారాధన, మంచి, అభిరుచి, సృజనాత్మక కృషిపట్ల ఉత్సాహం, ఇవి ఆదివాసులలో సహజంగా కన్పించే లక్షణాలు. ఇవి వారికి పుట్టుకతోవచ్చినవి. వీటిని ఒకక్రమ పద్ధతిలో పెంపొందింప చేయడానికి వృత్తిశిక్షణ కేంద్రాలద్వారా కృషి జరుగుతోంది. ఈకేంద్రాలలో నేత, దర్జీపని, వడ్రంగం, బొంగు, వేసులతోచేసే అల్లిక పనులవంటి వృత్తిపనులకు సంబంధించి శిక్షణ-ఉత్పత్తి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఇక్కడ వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించడానికి పెద్దఎత్తున కృషి జరుగుతోంది. డివిజనల్ ప్రధాన కార్యస్థలాలలో వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటుచేశారు. ఇంకా ఎక్కువ భూమి శాశ్వతంగా సాగుక్రిందకు తీసుకొని రావడానికీ, అధికాహారోత్పత్తి సాధించడానికి ప్రజలకు ప్రోత్సాహం కల్పిస్తున్నారు.

సహకార ఉద్యమం కొంతమంది అదివాసి వర్గాలను ఆకర్షించింది. ముఖ్యంగా "గల్లాంగులు" ఈ ఉద్యమంపట్ల ఆదరాభిమానాలు కనబరచారు. వారు నివసించే ప్రాంతాలలో సహకార సంఘాలు ఏర్పాటుచేయబడినాయి.

యువతరం వారికి విద్యపట్ల మంచి ఆసక్తి ఏర్పడింది. వారికి సాంకేతిక ప్రావీణ్యం సంపాదించాలన్న పట్టుదల ఏర్పడింది. నేపాల్‌లో పాఠశాలలను సందర్శించిన వారెవరైనా ఆ పాఠశాలల పరిశుభ్రత, నేపాల్ బాలుర అందమైన దుస్తులు, వారి సభ్యప్రవర్తన చూచి హర్షపులకితులు కాకమానరు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం నేపాల్‌లో కేవలం రెండుప్రాథమిక పాఠశాలలు ఉండేవి. కాని ఈనాడు 160 ప్రాథమిక పాఠశాలలు, 20 మాధ్యమిక పాఠశాలలు, 6 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

నేపాల్‌లో అన్ని ప్రాంతాలలోనూ త్వరలోనే జాతీయ నిర్బంధ్ర సైనిక దళాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ దళాలలో చేరడానికి అనేకమంది విద్యార్థులు ముందుకు వస్తున్నారు. వీరిలో మెకిక్లాంటి విద్యార్థులను పరివారికి అస్సామ్ రైఫిల్ దళ కేంద్రాలలో శిక్షణ ఇస్తారు. మిగతా భారతదేశాన్ని గురించిన చరిత్ర, సంస్కృతి ఇత్యాది విషయాలు బాగా తెలుసుకోడానికి వీలుగా కొంతమంది విద్యార్థులను దిగువన మైదానప్రాంతాలలో విద్యాభ్యాసం నిమిత్తం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం కూడా జరుగుతోంది.

ఇండియాలో ప్రజాస్వామ్య వ్యవస్థను కూలద్రోయడానికి మావో కుటిలయత్నాలు

"చిన్న చిన్న భూభాగాలను జయించటం కాదు చైనావారిఆదర్శం. భారతదేశంలో ప్రజాసామ్య కృషిని భగ్నం చేయటం-ఒక్క మారుగాకాకపోయినా క్రమక్రమంగానైనా-వారు లక్ష్యంగా పెట్టుకున్నారు" అనిఒకరచయిత" కొరిగ్రియెరేడెల్లాచేలా" అన్న ఇటాలియన్ దినపత్రికలో ప్రకటించిన వ్యాసంలో వ్రాశారు.

చైనావారి రాజ్యవిస్తరణ కాంక్ష దృష్ట్యా చూస్తే వారు సైన్యాలను ఉపసంహరించుకోవటం "పూర్తిగా ప్రచారంకోసం వుద్దేశించిన చర్య" గా తెలుస్తున్నదని ఆ రచయిత చెప్పాడు.

ఆయన యిటా యిలావ్రాశాడు: టిబెట్‌లో చైనావారు సైన్యాలను బాగా తగ్గిస్తున్నారు. ముంచుకరిగి టిబెట్‌లోని రోడ్లను యథాప్రకారంగా ఉపయోగించటానికి వీలైనపుడు ఇండియాపై తిరిగి చైనా దండయాత్ర ప్రారంభమవుతుందన్న భావాన్ని న్యూఢిల్లీ నుంచిలాడుతున్న సమాచారం గూడా బలపరుస్తున్నది. భారతదేశపు పార్లమెంటులో శ్రీ నెహ్రూ యీ భయాన్నే వెలిబుచ్చారు. భారతదేశానికి చైనా సవాలు (తాము స్నేహితులమని అబద్ధపు జాగ్రాలు చేస్తూ సంవత్సరాలతరబడి క్రమంగా జాగ్రత్తగా తయారుచేయబడింది.) ఆసియా లేదా అంతర్జాతీయ రాజకీయ స్థితిగతుల్లో శాశ్వతమైన లక్షణంగా కనిపిస్తున్నది. ఇది ఎంతవరకుసత్యమో భారతీయులు నిస్పష్టంగా గ్రహిస్తున్నారు. చైనా దీర్ఘకాలం పోరాటం పుడగలదన్న భావం భారతీయులను వేధిస్తున్నది. వెంటనే ఇండియా దిట్టపరచటం ఎంత అవసరమో గ్రహించిన పాశ్చాత్య దేశాలను గూడా యిది బాధిస్తున్నది.

"పాశ్చాత్య దేశాలలోని భారతదేశపు రాయబారులు, ఇండియాపై చైనా సవాలు శాశ్వతమైదిగా ఒప్పుకుంటున్నారు. చైనా కమ్యూనిజం సిద్ధాంతాలు, ఆసియా మిగత ప్రపంచంలో తన ప్రాబల్యాన్ని పెంపొందించుకొనటానికి మావో కాపట్యయుతమైనవి, ఈ సవాలు శాశ్వతమైనది కావటానికి కారణాలు. ఈ ఆదర్శాలను సాధించాలంటే చైనా మొదట్లో భారతదేశంలో ప్రజాసామ్య కృషిని భగ్నంచేయాలి. ఆసియా యెడుట ఇండియాను అగౌరవపరచాలి. భారతదేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితిని తారుమారు చేయాలి. ఇందుకుగాను చైనా తన శక్తినంతా వినియోగిస్తుందని మనం నమ్మకంగా చెప్పవచ్చును. అందుచేత ఈపరస్థవలన ఇండియాలోను. పాశ్చాత్య ప్రజాసామ్య దేశాలలోను ఎట్టిఫలితాలు కలిగేవీ నిర్ణయించి, పాశ్చాత్యులకు వాటిని వివరించటం మంచిది.

కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరించటంతో పెకింగ్ దురాక్రమణవాదం రూఢి అయినాయి. ఆ కొలంబో ప్రతిపాదనలను భారతదేశం అప్పుడే సమ్మతించింది. నేపాను తిరిగి ఆక్రమించే అధికారం దేశానికి లేదని చైనా అంటుంది. ఈ భాగాన్ని మెక్‌మోహన్ రేఖవరకు భారతీయ సైనికులు తిరిగి ఆక్రమించవచ్చని కొలంబో మధ్యవర్తులు చెప్పారు.

చైనా అబద్ధాలు చాలా అర్థమౌతుంది. మెక్‌మోహన్ రేఖ వెంటనున్న కొండకనుమలవరుసే భారతీయులకు రక్షణ సమకూర్చుతుంది. చైనావారు ప్రస్తుతం వున్నచోటనే మెక్‌మోహన్ రేఖకు దూరంగా వున్నప్పటికీ గూడా, ఎట్టి రక్తపాతం లేకుండా తాము నవంబరుదండయాత్ర తర్వాత విడిచివెళ్ళిన భూభాగాన్ని తిరిగి ఆక్రమించుకోగలిగే స్థితిలో ఉంటారు. భారతీయులు ఆ కొండకనుమలను ఆక్రమించుకోటానికి వీలులేని సమయాలు చైనా తన సైన్యాలను ఉపసంహరించుకోటం పూర్తిగా ప్రచారంకోసమేనని అనాలి అంటేగాక శీతాకాలంలో తనసైనికులకు తిరిగి టిబెట్‌కు తీసుకపోతే వారికి ఆయుధాలు, భోజనసామగ్రి మొదలైనవాటిని అందించటం చైనాకు సులభమౌతుంది.

ప్రజాసామ్య వ్యవస్థను కూలద్రోయడానికి కుటిలయత్నాలు

లడక్‌కు సంబంధించిన తవరకు కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరించటానికి వేరు కారణాలు వున్నాయి. పేంగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం మధ్యవర్తిత్వానికిగానీ, ఉభయపక్షాలు నియమించిన తటస్థ న్యాయమూర్తి మధ్యవర్తిత్వానికిగానీ ఈ వివాదాన్ని వదులుచామన్న శ్రీ నెహ్రూ చేసిన సూచనను గూడా వారు తిరస్కరించారు. ఇదంతా ఒకే విషయాన్ని రుజువుచేస్తుంది. తనకు అనుకూలముగావున్నప్పుడు ఏదోసాకుతో సైనిక దురాక్రమణను తిరిగి ప్రారంభించటానికి తనకుస్వేచ్ఛవుందా అని చైనా కోరుతుంది. చిన్న చిన్న భాగాలను జయించటం కాదు చైనావారిఆదర్శం. భారతదేశంలో ప్రజాసామ్య కృషిని భగ్నం చేయటం-ఒక్క మారుగా కాకపోయినా మెల్లమెల్లగా- వారి ఆదర్శమైంది.

ఏది ఏమైనప్పటికి చైనా వల్ల కలుగుతున్న ప్రమాదాన్ని యెదుర్కొటానికి ఇండియా ఎంతో దృఢచిత్తం చవలసివున్నదని విస్పష్టమైంది. భవిష్యత్తు ఆశాజనకంగా లేదు. ఫిబ్రవరిఆఖరులో పార్లమెంటులో ప్రతిపాదించబడిన భారతదేశపు బడ్జెట్‌లో రక్షణవ్యయం రెట్టింపు చేయబడింది.....ఇండియాతన బాధ్యతలను నిర్వహించటానికి కృతనిశ్చయురాలై వున్నది స్పష్టం. భారత దేశాన్ని బలపరుస్తూ పశ్చిమ రాజ్యాలు స్వప్రయోజనాలను కాపాడుకోగలుగుతున్నాయి. పాశ్చాత్య దేశాలు పెద్దపెట్టున అందించే సహాయం నిరుపయోగంగా వుంచబడదనీ, అది అతిరిక్తంగా పూర్తిగా వినియోగించబడుతుందని భారతీయులు దృఢనిశ్చయులుగా వుండటమే సూచిస్తుంది.

కూచి బీహార్ జిల్లాలో పెద్ద గాలివాన

15మంది మృతి, పెక్కుమందికి గాయాలు

కలకత్తా ఏప్రిల్ 20

నిన్నసాయంత్రం వచ్చిన గాలివానకు కూచిబీహార్ జిల్లాలోని తుఫాన్ గంజ్ సబ్‌డివిజనల్ టౌన్ చాని పరిసర ప్రాంతాలు గురిఅయ్యాయని యీగాలివాన కారణంగా 15 మంది మృతిచెందారని, పెక్కుమంది గాయపడ్డారని నేడు వుదయం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి అందిన సమాచారంలో తెలుపబడినది. గాలివాన సుమారు ఒక గంటవరకు వున్నదని కుండపోతగా వర్షం పడ్డదని ఈసంఘటనవల్ల ఆర్థికి పసువులకు నష్టం వాటిల్లిందని వార్తలో పేర్కొనబడినది. సుమారు 10వేల మంది తుఫాన్ బాధితులకు గురిఅయినట్లుఅంచనా వేయబడినది. తుఫాన్ బాధితులకు అవసర సహాయం కల్పించేందుకు యేర్పాట్లు చేయుటకు ఉత్తర్వులివ్వబడ్డాయి.

గద్వాల్ పంచాయతి సమితిలో దళపతుల శిక్షణ శిబిరం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20

గద్వాల్ పంచాయతిసమితి ఉపాధ్యక్షుడు శ్రీకులకర్ణి పంచాయతి సమితి కార్యాలయంలో దళపతి శిక్షణ శిబిరానికి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

వేర్వేరు పంచాయతీలనుండి వచ్చిన దళపతులకు శిక్షణ గరపబడింది.

హిందూ పత్రిక విలేఖరి శ్రీ కృష్ణస్వామి మృతి

హైదరాబాద్, ఏప్రిలు 20

హిందూ పత్రిక చీఫ్ రిపోర్టరు శ్రీ ఎ.వి. కృష్ణస్వామి నిన్న సాయంత్రము నికిందాబాదులోని గాంధీ ఆస్పత్రిలో మృతి చెందారు. శ్రీకృష్ణస్వామి వయస్సు 55 యేండ్లు. ఆయనకు భార్య ఇద్దరు కొడుకులుముగ్గురు కూతుళ్లు కలరు. గత జూన్‌లో ఆయనకు గుండెజబ్బురాగా 2 నెలలపాటు ఆస్పత్రిలోచేరి చికిత్స పొందారు. నిన్న అకస్మాత్తుగా వ్యాధిరాగా ఆయన ఆస్పత్రిలో చేర్చబడ్డారు. కాని ఆస్పత్రిలో సాయంత్రంమరణించారు.

హృద్రోగంతో నిన్న సాయంత్రం మృతిచెందిన శ్రీ కృష్ణస్వామి భౌతికకాయానికి నారాయణగూడాశ్మశాన వాటికలో నేడు ఉదయము అంత్యక్రియలు జరిగాయి. ప్రముఖ పత్రికా రచయిత శ్రీ కృష్ణస్వామి మరణ వార్త తెలియగానే నగరంలోనిఆయన మిత్రులు, అభిమానులు, తోటి పత్రికా రచయితలు శ్రీ కృష్ణస్వామి నివాసానికివెళ్ళి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భూగర్భ జలాలను కనిపెట్టే కొత్త పద్ధతి

మాస్కో, ఏప్రిల్ 20

మాస్కోలోని రేడియో ఎలక్ట్రానికు నిపుణులు భూగర్భ జలాలను కనిపెట్టేకొత్త పద్ధతిని రూపొందించారు. వారు నిర్మించిన భూగర్భ రేడియో లొకేటర్ సాయంతో యిటీవలతుర్క్‌మేనియాలో భూగర్భ జలనిధులుకనుగొనబడ్డాయి. ఈ యంత్రం రేడియో తరంగాన్నివంపి, ఆమోకి రెలియజేస్తుంది. మున్ముందు ఖనిజ, ఇంధన నిక్షేపాలను కనుగొనడానికి కూడా రేడియో తరంగాలను వినియోగించవచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

దేశరక్షణకు ప్రజలు సర్వవిధాలా సహకరించాలి

ఆర్మూరులో సంత్‌తుకుడోజీ మహారాజ్ ఉద్బోధ

(మా ప్రత్యేక విలేఖరి)

ఆర్మూరు, ఏప్రిల్ 20

మనదేశముపైన జరిగిన దురాక్రమణను అంతమొందించే వరకు ప్రజలు సర్వవిధాలా దేశరక్షణకు సహకరించవలయుననీ గత బుధవారము నిజామాబాద్ జిల్లాలో ఆర్మూరుపట్టణమునందు జరిగిన గొప్పబహిరంగ సభలో సంత్‌తుకుడోజీ మహారాజ్ ఉద్బోధించారు.

దేశరక్షణకు అసువులు కోలిపోయిన వీరులు అమరులనీ, కులమత భేదములను నిర్మూలించి ఐక్యమత్యముతోదేశమును రక్షించకొనవలయుననీ ఆయన హెచ్చరించారు.

దేశములో దొంగతనము, మద్యపానము, కల్తీ వ్యాపారం జరుగనినాడే దేశము బాగుపడుననీ, స్వాతంత్ర్యమునకు భంగము కలుగు చర్యలు చేసినవారు దేశద్రోహులనీ, భగవంతునిదృష్టిలో కూడా వాళ్లు దోషులుగా పరిగణింపబడుదురనీతమ ప్రసంగములో పేర్కొన్నారు.

